నేటి దినపత్రిక
# సూర్య

శుక్రవారం
22 డిసెంబర్
2023
పేజీలు 8

పల్నాడు జిల్లా

## సి.ఎం.వో. నుంచి ఫోన్

# సిట్టింగ్‌లలో వణుకే వణుకు..!!




- ఏం వినవలసి వస్తుందోనన్న ఆందోళన
- ప్రజల్లో 60 శాతం సానుకూలతుంటే ఢోకా లేదు
- ఉమ్మడి జిల్లాలో మరికొన్ని మార్పులు
- శరవేగంగా కసరత్తు చేస్తున్న వైసిపి అధినేత
- గెలుపు గుర్రాలకే అవకాశం

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా**

వైసిపి సిటింగులలో వణుకు పుడులతోంది.ఎప్పడు సిఎంవో కార్యాలయం నుంచి ఫోన్ వస్తుందోనన్న ఆందోళన రోజురోజుకు పెరుగుతోంది. నీకు సిఎంవో ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చిందని పిఏ చెప్పగానే ఉరుకులు, పరుగులతో తాడేపల్లి పయనమవుతున్నారు.2024 సార్వత్రిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభ్యర్థుల ఎంపికలో సైతం నూతన పంధాను అనుసరిస్తున్నారు. ఇందులో భాగంగా అభ్యర్థుల ఎంపికలో తీవ్ర కసరత్తు చేసుంష్తున్నారు. ప్రత్యర్ధి పార్టీఈలను ధీటుగా ఎదుర్కొనే విధంగా అభ్యర్ధులను ఎంపిక చేయాలని భావిస్తోన్న జగన్ అందుకు అనుగుణంగా సామాజిక సమీకరణాలే కాకుండా అర్ధిక అంగబలం ఉన్న నేతలను రంగంలోకి దించుతున్నారు. ఈనేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న 17 నియోజకవర్గాలలో సిటింగులను ప్రాతి పథికగా తీసుకుని గెలుపు ఓటములపై బేరీజు

**మిగతా 3వ పేజీలో**



## అధికారమే లక్ష్యంగా..

# టిడిపి,జనసేన అడుగులు

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ఎన్నికల యుద్ధం మొదలైంది.యువగళం సభనుంచే ఎన్నికల శంఖారావం పూరించిన విధంగా నేతల ప్రసంగాలు కనిపించాయి. ఒకకె వైపు చంద్రబాబు , పవన్ కళ్యాన్ ఎన్నికల యుద్దంలో మాదే విజయం అన్న విధంగా వ్యాఖ్యలు చేయగా , లోకేస్ వ్యాఖ్యలుమరింత ఏగ్రసివ్ ఉన్నాయి. ఇప్పటి వరకు అధికార పార్టీపై టిడిపి, జనసేన పార్టీలు ఎవరికి వారు పోరాటం చేశారు. ఇక నుంచి కలిసి పోరాటానికి దిగుతోన్న నేపధ్యంలో జనం మెచ్చేలా ఉమ్మడి మేనిఫెస్టో ఉండాలని రెండు పార్టీల అగ్రనేతలు నిర్ణయిం తీసుకున్నట్లు తెలుస్తోంది.ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటం సాగించినప్పటికీ, ప్రజల్లోకి వెళ్ళాలంటే ఉమ్మడి మేనిఫెస్టోను ఉండాలన్న భావనతో రెండు పార్టీల మేనిఫెస్టోపై కసరత్తు చేస్తున్నారు.అయితే ఇప్పటికే టిడిపి ఐదు ప్రధాన అంశాలతో కూడిన మేనిఫెస్టోనేను ప్రకటించిన నేపథ్యంలో ఉన్నవాటికే కొన్నఇ ప్రధాన అంశాలను చేర్చి న నేపథ్యంలో ప్రస్లుతం వాటిని ప్రజల్లోకి పంపించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. నిర్ణయించుకున్నట్లు సమాచారం అందుతోంది. పూర్తయిన మేనిఫెస్టోను సంక్రాంతికి విడుదల చేయాలని ఈనేపథ్యంలోమేనిఫెస్టోలలో ఇద్దరి

**మిగతా 3వ పేజీలో**

- జనం మెచ్చేలా ఉమ్మడి మేనిఫెస్టో
- నేటి నుంచి మిని మేనిఫెస్టోతో ప్రచారం
- 100 రోజుల కార్యాచరణతో పర్యటనలు
- సంక్రాంతి రోజున ఉమ్మడి మేనిఫెస్టో తుది ప్రకటన
- ప్రజా సమస్యలపై సమిష్టి పోరాటానికి నేతలు
- ఇప్పటికే జిల్లాలోని సెగ్మెంట్ల వారీగా సమావేశాలు
- యువగళం సభ నుంచే టిడిపి, జనసేన ఎన్నికల శంఖారావం



## సాంకేతిక పరిజ్ఞానాన్ని

# అందిపుచ్చుకోవాలి

### ట్యాబ్స్ పంపిణీ లో జిల్లా కలెక్టర్ శివ శంకర్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఎనిమిదో తరగతి నుంచి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ అన్నారు. గురువారం విద్యార్థినీ విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు 8వ తరగతి నుండి ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు,డాక్టర్లు శాస్త్రవేత్తలుగా ఎదగాలనే టార్గెట్ పెట్టుకోవాలన్నారు. పిల్లల భవిష్యత్‌లో మహోన్నతమైన మార్పులు తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మన పిల్లలు కూడా అంతర్జాతీయ స్థాయిలో

**మిగతా 3వ పేజీలో**

## అభివృద్ధి కావాలంటే జగన్ మళ్లీ సీఎం అవ్వాలి: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు, మేజర్న్యూస్: రాష్ట్రానికి మేలు చేసే వైఎస్ జగన్ లాంటి వ్యక్తి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు సందర్భంగా అచ్చం పేట చౌత్రా సెంటర్ లో అభిమానులు, కార్యకర్తల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కేక్ కట్ చేసి.. ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు మేలు జరగాలన్నా.. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా.. నియోజకవర్గంలో తనను, రాష్ట్రంలో జగన్ గారిని గెలిపించాలని కోరారు. నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఏకైక నాయకుడు జగన్ అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసి దోచుకుంటే.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రం.. ప్రతి కుటుంబానికి సంక్షేమం అందిస్తూ అండగా నిలిచారన్నారు. సీఎం వైఎస్ జగన్ అండతోనే పెదకూరపాడు నియోజకవర్గాన్ని ఇంత పెద్ద స్థాయిలో అభివృద్ధి చేయగలిగామన్నారు.

## 16 వ వార్డులో ముఖ్యమంత్రి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



పిడుగురాళ్ల, మేజర్న్యూస్: పిడుగురాళ్ల పట్నంలోని 16వ వార్డులో రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగనే ఎందుకు కావాలి కార్యక్రమం వార్డు కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాలంటీర్లతో కలిసి వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసే ప్రచార పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు పాదయాత్రలో ఆయన చేసిన వాగ్దానాలు నిలబెట్టుకున్నారని, చెప్పిందానికంటే మరింత అధికంగా ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారన్నారు. గతంలో ఎవరూ చేయలేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనను కొనసాగిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ప్రజా రంజక పాలన అందిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కత్తెరపు వాసిదేవ రెడ్డి తో పాటు వైసిపి నాయకులు ఆరికట్ల నాగిరెడ్డి , అల్లు లింగారెడ్డి , మద్దిగుంట్ల రవి , తడికమల్లవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం, ఇద్దరు మృతి





మేజర్ న్యూస్, విజయపురి సౌత్: మాచర్ల మండలం లోని బైరవని పాడు గ్రామ శివారులో నాగిరెడ్డి కూరగాయల షాప్ వద్ద మాచర్ల వైపు వెళ్లే స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనం, మాచర్ల నుండి వచ్చే పల్సర్ బైకు ఎదురెదురుగా ఢీకొన్నాయి వాహన చోదకులకు ఇరువురికి గాయాలు అవ్వగా. గాయపడిన రెండు వైపుల వ్యక్తులను మాచర్ల గవర్నమెంట్ హాస్పటల్ తీసుకొని వచ్చారు. హాస్పిటల్లో ఆక్సిజన్ అందక పసివేముల గ్రామానికి చెందిన పండ్ల శ్రీనివాసరావు 30 సం. తండ్రి బుగ్గ మల్లయ్య గౌడ కులానికి చెందినవారు చనిపోయారు. అలాగే ఇంకోవైపు గాయపడిన దేశాటి దొరబాబు 23 సం. తండ్రి బాబు మాచర్లలోని శ్రీశైలం రోడ్డు లో నివాసము ఉంటున్న వ్యక్తిని నరసరావుపేట ఏరియా హాస్పిటల్ కి రిఫర్ చేయగా. వెళ్తున్న మార్గం మధ్యలో చనిపోయారు. విజయపురి సౌత్ ఎస్సై అనిల్ కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రక్తదాన శిబిరం...అద్భుత విజయం

- మంత్రి అంబటి పిలుపునకు అనూహ్యస్పందన
- జగనన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 863 మంది రక్తదానం
- 51 కేజీల కేక్ ను కట్ చేసిన మంత్రి అంబటి , పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర్ రెడ్డి






సత్తెనపల్లి రూరల్, మేజర్న్యూస్: రాష్ట్ర యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు సామాజిక హితంగా జరిగేలా రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు" రక్తదానం చేద్దాం– జగనన్న శుభాకాంక్షలు ' చెబుదాం అంటూ ఇచ్చిన పిలుపుకు అనూహ్య స్పందన లభించింది. గురువారం పట్టణ ఏరియా వైద్యశాలలో జరిగిన ఈ రక్తదాన శిబిరంలో 863 మంది రక్తదానం చేసి జగన్ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముందుగా మంత్రి అంబటి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి దాతలను పరామర్శించి, ప్రోత్సహించారు. అనంతరం వైద్యశాల ప్రాంగణంలో నాయకులు ఏర్పాటు చేసిన 51 కేజీల కేకును మంత్రి అంబటి , పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి లు కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించి జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్ క్రాస్ సౌజన్య లో జరిగిన రక్తదాన శిబిరంలో నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులు,, కార్యకర్తలు, నాయకులు స్పందించారు. గత ఏడాది 836 మంది రక్తదానం చేయగా ఈ సంవత్సరం అంతకుమించిన స్పందన లభించింది. రక్తదాతలకు మంత్రి స్వయంగా ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో ఈ ఏడాది రక్తం సేకరించడం జరిగిందన్నారు. సరైన సమయంలో రక్షబంధక ఎంతోమంది ప్రాణాల కోల్పోవడం గమనిస్తున్నామని.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఐదవ ఏడాది కూడా అత్యధిక స్థాయిలో భారీగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా ఉండేందుకు కృషిచేసామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, రెడ్ క్రాస్ భాద్యులు ,వైద్య సిబ్బంది , శ్రేణులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# భావితరాల బంగారు భవిష్యత్తు కోసం సీఎం జగన్ కృషి

**ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**



పెద్దకూరపాడు,మేజర్న్యూస్ : రేపటి తరం బాగుం డాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహెూన్ రెడ్డి గారు ఎన్నో సంచలన పథకాలు అమలుచేస్తున్నారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతిలోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కల్ ఆవరణలో ఉచిత ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూ రు శంకరరావు పాల్గొన్నారు. అమరావతి మండ లానికి సంబంధించి 388 మంది విద్యార్థులకు, పెదకూరపాడు మండలానికి సంబంధించి 241 మందికి ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడు తూ.. భావితరాలు బాగుండాలన్న గొప్ప లక్ష్యంతో సీఎం జగన్ ఎన్నో మంచి పనులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రూ.17,500 కాగా... అందులో ఉపయోగించే బైజూస్ యాప్ విలువ రూ.15,500 అని చెప్పారు. ఒక్కొక్క ట్యాబ్ కోసం రూ.33 వేలు ఖర్చు చేస్తున్నామన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు సీఎం అయినా తర్వాత నాలుగున్నరేళ్లలో నాడు నేడు ద్వారా రాష్ట్రంలోని పాఠశాలల రూపు రేఖలు మార్చేశారన్నారు. గతంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను ఇప్పుడు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. విద్యావిధానాల్లో పెనుమార్పులు తీసుకొచ్చి బంగారు భవితకు బాటలు వేశారన్నారు. ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి అంతర్జాతీయ ప్రమాణాలను అందుబాటులోకి తెచ్చారన్నారు. ప్రతి పేదవాడు చదువుకోవాలన్న సంకల్పంతో అమ్మఒడి, విదేశీ విద్యాదీవెన, విద్యాకానుక, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, ఫీజ్ రీయింబర్స్ మెంట్ వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నా రన్నారు. ఉన్నత వర్గాలతో పాటు అణగారిన వర్గా లకు కూడా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం గా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు ఉప యోగిం చుకొనా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరలని ఆకాంక్షించారు.

## ప్రేమ..శాంతి.. సమాధానం ఇదే క్రిస్మస్ సందేశం: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు




పెదకూరపాడు, మేజర్న్యూస్: ప్రేమ, శాంతి, సమాధానం.. ఇదే క్రిస్మస్ సందేశం అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు అన్నారు. అమరావతిలోని ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నం బూరు శంకరరావు మాట్లాడుతూ.. శత్రువుల పట్ల కూడా క్షమాగుణం కలిగి ఉం డాలని క్రీస్తు సందేశమిచ్చారన్నారు. క్రీస్తు చూపించిన మార్గంలో నడిస్తే.. ప్రపంచం ప్రేమమయంగా మారుతుందన్నారు. ఏసుక్రీస్తు చూపిన మార్గం లో నడుస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందరికీ మంచి చేస్తున్నార న్నారు. రేపు సెమీ క్రిస్మస్ వేడుకలు, సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పెదకూరపాడు నియోజకవర్గమంతటా ప్రతి గ్రామంలో నిర్వహి స్తున్నట్టు చెప్పారు. అందరూ ఆ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు.

## అవినీతి పాలన త్వరలోనే అంతం

నరసరావుపేట, మేజర్న్యూస్: రాష్ట్రంలో అవినీతి పాలన అంతమయ్యేందుకు రోజులు దగ్గర పడ్డాయని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో "బాబు షూరిటీ – భవిష్యత్తుకు" గ్యారంటీ కార్యక్రమం నరసరావుపేట పట్టణంలో స్థానిక 15 వార్డో ఆయన పర్యటించారు. మాజీ కౌన్సిలర్ కదం నాగజ్యోతి ఆధ్వర్యంలో ప్రజలు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వార్డులో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదల ఇళ్ల స్థలాల భూసేకరణలో స్థానిక ఎమ్మెల్యే భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. టీడీపీ అధికారంలో ఉండగా పట్టణలోని టిడ్కో ఇళ్ల నిర్మాణం 80 శాతం వరకు పూర్తి చేస్తే వైసీపీ ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేయకుండా పాడు పెట్టి గబ్బిలాలు తిరిగేలా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని,వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సత్తా చాటాలన్న ఉద్దేశంతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో విద్య కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కిట్టుతో బుక్స్, యూనిఫారం, షూస్, సాక్సులు, బ్యాగు, 8 వతరగతి చదివే పిల్లలకు బైజూస్ టాబ్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. మనబడి నాడు నేడు ద్వారా ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.విద్య వైద్యం తో పాటుగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పారదర్శకంగా అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 8 వ తరగతి చదివే మంది పిల్లలకు మరియు మంది ఉపాధ్యాయులకు కలిపి మొత్తం ట్యాబ్స్ పంపిణీ చేయడం జరిగిందని, 2023 - 24 విద్యా సంవత్సరంలో ప్రతి ట్యాబ్ లోను ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్ సబ్జెక్టు లతోపాటుగా సందేహాలను నివృత్తి కోసము ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్స్టాల్ చేయబడింది అన్నారు. విద్యార్థులు సులభంగా విదేశీ భాష నేర్చుకునే విధంగా డ్యాలింగో యాప్ కూడా ఇనిస్టాల్ చేయబడిందని, అవాంఛనీయ సైట్లు నిరోధించే లక్ష్యంతో ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా దీన్ని రూపొందించడం జరిగింది అన్నారు.

## అధికారమే లక్ష్యంగా.. టిడిపి,జనసేన అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

మధ్య జరిగిన చర్చలలో మేనిఫెస్టోకు సంబంధించి11 అంశాలకు ఆమోదం లభించినట్లు తెలుస్తోంది.దీంతో రానున్న వంద రోజులకు ఉమ్మడి కార్యచరణ సిద్ధంచేయడంతో పాటుగా మిని మేనిఫెస్టోను గడపగడపకు ప్రచారం చేయాలనినిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఇందులో ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయడానికి ఇప్పటికే జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో టిడిపి, జనసేన కలిసి సమావేశాలు నిర్వహించాయి. కొన్ని నియోజకవర్గాలలో టిడిపి, జనసేన కలిసి తిరగడానికి సుముఖత వ్యక్తంవ్యక్తం కావడంలేదన్న ప్రచారం కూడా జరుగుతోంది.దీంతో టిడిపి నేతలకు కొంత తలనొప్పిగా ఉన్నట్లుగా సమాచారం అందుతోంది.కాగా, ఇలాంటి సహజమేనని అన్నింటిపై కూర్చుని చర్చించుకుంటే అన్నీ సమస్యలు పరిష్కారం అవుతాయన్న భావనను రెండు పార్టీల సీనియర్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. కాగా, టిడిపి, జనసేన ఉమ్మడి మిని మేనిఫెస్టోను 100 రోజుల పాటు గడపగడపకు ప్రచారం చేసేందుకు రెండు పార్టీ నేతలు సిద్ధమవుతున్నట్లు సమాచారం అందుతోంది.

**ప్రజా సమస్యలపై సమిష్టి పోరాటం:**

100 వందరోజుల కార్యాచరణను సిద్ధం చేసుకున్న టిడిపి,జనసేన ప్రజా సమస్యల విషయంలో కూడా ఇదే పంథాను అవలంభించాలని నిర్ణయించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటించాలని భావిస్తోన్న నేపథ్యంలో రెండు పార్టీల నేతలు కార్యకర్తలు ఎవరికి వారు వారి కేడర్‌ను వారు తీసుకురావాలని ఉమ్మడిగా నిర్ణయించుకున్నట్లు సమాచారం అందుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా, ఉమ్మడి గుంటూరు జిల్లాలో 17 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, పల్నాడు జిల్లాలో 7నియోజకవర్గాలు ఉన్నాయి. వాటిలో జనసేన కోరుకునే వాటిని పరిశీలిస్తే, నర్సరావుపేట,సత్తెనపల్లి నియోజకవర్గాలు ఉన్నట్లు సమాచారం అందుతోంది.అయితే మొదటి నుంచి ఈ సీటును ఆశిస్తున్న డాక్టర్ అరవిందబాబు కు ఇస్తుండా జనసేనకు కేటాయిస్తే టిడిపి కేడర్ అసంతృప్తి వస్తుందని భావిస్తున్నారు. అదే విధంగా ఇటీవల టిడిపిలో చేరిన కన్నా లక్ష్మీనారాయణకు సత్తెనపల్లి ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇచ్చారు. ఈక్రమంలో ఆ సీటు జనసేనకు కేటాయిస్తే కన్నాను ఎటు పంపించాలన్న ఆందోళనలో టిడిపి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఉడి గుంటూరు జిల్లాలో ఒక్క తెనాలి మనహా మరో సీటుకు అవకాశం లేదని టిడిపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.అది కూడా నాదెండ్ల మనోహార్ కోసం టిడిపి త్యాగం చేయడమేనని టిడిపిలోని కొందరు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

**టిడిపి, జనసేన ఉమ్మడి ప్రచారం:**

ఉమ్మడిగా ప్రచారం చేయడానికి రెండు పార్టీల నేతలు సిద్ధమవుతున్నాయి.. ఇప్పటికే అధికార వైసిపి పల్నాడు జిల్లా చేపట్టిన కార్యక్రమాలతో ఆ పార్టీ జోరు మీద ఉన్న నేపథ్యంలో దానికి దీటుగా కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉంది. వైసిపి సంక్షేమ పథకాలకు భిన్నంగా టిడిపి,జనసేన మేనిఫెస్టో ఉంటేనే ప్రజామోదం పొందే అవకాశం ఉందని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.అయితే ప్రధానంగా అమరావతి రాజధానిగా చేస్తాం మన్న ప్రచారాన్ని ఎక్కువగా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.అదే విధంగా రైతుకు 20 వేలు, 18 ఏళ్లు నిండిన మహిళకు నెలకు 15 వేల చొప్పున ఇవ్వటం,ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం,యువత కోసం యువగళం పేరుతో ప్రతి నిరుద్యోగికి ప్రతినెల రూ.3 వేలు నిరుద్యోగ భృతి,ప్రచారం చేయనున్నారు. ఐదేళ్ళలో 20 లక్షల మంది యువతకు ఉపాధిఅవకాశాలు కల్పించడం,బీసీలకు రక్షణ చట్టాన్ని అమలు పరచడం,ఇంటింటికి కుళాయిల ద్వార మంచినీటి సౌకర్యం కల్పించడం తదితర అంశాలతో మొత్తం మీద అధికార వైసిపి కంటే అధికంగా సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నామని చెప్తుతున్నారు.జనసేన,టిడిపి ఉమ్మడి కార్యాచరణలో భాగంగా అధికారం టిడిపి,జనసేనదేనన్న భావన వ్యక్తమయ్యే విధంగా ప్రచారం చేయాలని భావిస్తున్నారు.

# ప్రేమ, అభిమానాలను పంచే క్రిస్మస్

గుంటూరు, మేజర్ న్యూస్ :- లోక రక్షకుడైన ఏసుక్రీస్తు జన్మించిన రోజైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రేమ, అభిమానాలతో జరుపుకుంటారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల హై టీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, బిషప్ డా.చిన్నాబత్తిని భాగయ్య, రాష్ట్ర క్రిస్టియన్ అఫైర్స్ అడ్వైజర్ మద్దు బాలస్వామితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం ఎంతో పవిత్రమైనదన్నారు. ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుకుంటు న్నానన్నారు. సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినం అయిన క్రిస్మస్ కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ అన్నారు. క్రీస్తు బోధనలను అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ కలసిమెలిసి వుండాలన్నారు. సమిష్టిగా పని చేయడం ద్వారా జిల్లా తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. బిషప్ డా.చిన్నాబత్తిని భాగయ్య క్రిస్మస్ సందేశం అందిస్తూ మానవులను దైవ పుత్రులుగా మార్చడానికి భూమిపై మానవునిగా అవతారం ఎత్తిన దైవ



పుత్రుడు ఏసుక్రీస్తు అని అన్నారు. దేవునితో మానవులు జరుపుకునే పండుగే క్రిస్మస్ పండుగ అన్నారు. సకల జీవరాసులకు ప్రేమ , మానవత్వాన్ని, మానవులను పాపము నుండి పుణ్యమార్గానికి నడిపించడానికి , తోటి వారికి సేవ చేసి స్వస్థత అందించాలని క్రీస్తు బోధించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన మోహన్ రెడ్డి రాష్ట్రంలోని క్రైస్తవ సంఘాలకు సంబంధించిన అన్ని అంశాలను సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర క్రిస్టియన్ అఫైర్స్ అడ్వైజర్ మద్దు బాలస్వామి మాట్లాడుతూ లోక రక్షకుడైన ఏసుక్రీస్తు జన్మించిన రోజు క్రిస్మస్ ప్రపంచ పండుగ అని, ప్రపంచంలో సువరిపాలన ప్రారంభించిన రోజన్నారు. క్రిస్మస్ రోజైన డిసెంబర్ 25వ తేదీనే భారత ప్రభుత్వం యాదృచ్చి కంగా గుడ్ గవర్నెన్స్‌డేగా ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్‌రెడ్డి అద్భుతమైన పరిపాలన చేస్తున్నారన్నారు. క్రైస్తవ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. క్రైస్తవుల శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని కోరిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా భూములను కేటాయిస్తున్నారని, ముఖ్యమంత్రి ఆదేశాలను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్రైస్తవ శ్మశాన వాటికకు 16.50 ఎకరాలు కేటాయించారన్నారు. ప్రజలందరూ శు భిక్షంగా, శాంతి సమాధా నాలతో జీవించాలని, ఏసుక్రీస్తును ప్రార్థిస్తున్నామన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరి రావు, రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ డైరెక్టర్ మనోరంజనీ, పాస్టర్లు రేవ. సతీష్ , సిస్టర్ రెబాకా, విక్రాంత్ వర్ధన్, జోసఫ్, ఫ్రాన్సిస్ క్రిస్మస్ సందేశాలు అందించారు. క్రిస్మస్ కేకును జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, బిషప్ డా.చిన్నాబత్తిని భాగయ్య, రాష్ట్ర క్రిస్టియన్ అఫైర్స్ అడ్వైజర్ మద్దు బాలస్వామి తో కలసి కట్ చేశారు. కార్యక్రమంలో క్రీస్తును స్తుతిస్తు గీతాలను ఆలపించారు. చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్ర శేఖర రావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటిజన్ సహాయ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రోషన్ జమీర్ బాషా, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎంవో నుంచి ఫోన్.. సిటింగ్‌ల్లో వణుకే వణుకు..!!

(మొదటి పేజీ తరువాయి)

వేసుకుంటున్నారు. ఇందులో భాగంగా సిటింగ్‌లు అక్కడే ఉంటే గెలుస్తారా.. లేదా అన్న కోణంలో రిపోర్టులను పరిశీలించి అందుకు అనుగుణంగా వారిని ఇతర నియోజకవర్గాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూడు నియోజకవర్గాలను మార్చిన జగన్ గెలుపులో భాగంగా మరి కొన్నింటిని మార్చే అవకాశం ఉన్నట్లు సమాచారం అందుతోంది. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో చిలకలూరిపేటకు మల్లెల రజేష్‌నాయుడును రంగంలోకి దించిన సిఎం పల్నాడు మరో నియోజక వర్గంను కూడా మార్చే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇదిలావుండగా, మాకు మారే అవకాశం లేదని భావిస్తున్న అనేక మంది నేతల్లో భయం లేకపోయినప్పటికీ ఒక వేళ సిఎంవో కార్యాలయం నుంచి ఫోన్ వచ్చిందంటేనే ఏదో మారబోతోందన్న సంకేతంగా భావిస్తున్నారు. ఇటు నేతల్లో..మరో వైపు కార్యకర్తలలో వణుకు పుదుతోంది.ఇదిలావుండగా, ఇప్పటి వరకు అనేక అంశాలకు సంబంధించి రిపోర్టులను తీసుకున్న జగన్ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవల 175 నియోజకవర్గాలకు సంభందించి అనేక అంశాలను సుమారు 5 వేల పేజీలతో బుక్ ను తయారు చేసి ఎమ్మెల్యేలకు అందించిన జగన్ మరో రిపోర్టును కూడా ఇచ్చారు. వీటిలో నియోజవర్గంలో ఎమ్మెల్యేకు సంబంధించి ఏఏ అంశాలలో ప్రజామోదం ఉందన్న కోణంలో కూడా గ్రాఫ్ రూపంలో అందించారు.అదే విధంగా నియోజకవర్గంలో వారు ఎంత అవినీతికి పాల్పడ్డారు..ఏ అంశంకు సంబంధించి వారు ప్రజామోదం పొందలేక పోయారు..అనే సుధీర్ఘ కసరత్తుతో ఎమ్మెల్యేల ఫైల్‌ను తయారు చేసిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి వారికి అందించడంతో వారి మార్కుల శాతంను అనుసరించి వారికి టిక్కెట్లు ఇచ్చేది..లేనిది వారే నిర్ణయించే విధంగా చేశారు. దీంతో ఒక వేళ వారికి టిక్కెట్ నిరాకరించిన వారిలో ఆందోళన ఉన్నప్పటికీ పార్టీకీ లాయల్‌గానే ఉంటారు.వ్యతిరేకంగా చేసే అవకాశాలు చాఖులా తక్కువగా ఉంటాయని రాజకీయ విశ్లేకులు అభిప్రాయ పడుతున్నారు. ఇదిలాఉండగా, జిల్లాలో ఎవరిని మార్చుతారు అన్న దానికి మాత్రం సమాధానం దొరకడం లేదు.

**60 శాతం మార్కులు దాటిన వారికి టిక్కెట్లు ఖాయం:**

ఎమ్మెల్యేల గ్రాఫ్ ప్రకారం 60 శాతం మార్కులతో ప్రజామోదం ఉన్న వారికి టిక్కెట్లు ఖాయంగా భావిస్తున్నారు.జనవరి తొలి మాసంలో 175 టిక్కెట్లను ఖరారుచేయాలని వైసిపి అధిష్టానం భావిస్తున్నా నేపథ్యంలో అన్నీ అంశాలు తీసుకుంటున్నారు.60 శాతం ప్రజామోదం ఉన్న నాయకుల పరిస్థితిలో కూడా కొంత చేంజ్ చేయాలని భావిస్తున్నాట్లుగా సమాచారం అందుతోంది.60 శాతం ప్రజామోదం ఉన్న నాయకులకైన నియోజికవర్గంలో ఎంతో కొంత వ్యతిరేకత ఉండే అవకాశం ఉంది. ఈ తరుణంలంతో అభ్యర్థులను ఇటు నుంచి అటు..అటు నుంచి ఇటు అంటూ ప్రయోగాలు చేస్తే ఎలా ఉంటుందన్న భావన వైసిపి అధిష్టానంలో వ్యక్తమయితే వారిని మార్చే అవకాశాలు ఉంటాయి. ఇప్పటికే జిల్లాలో చిలకలూరిపేటను మార్చిన జగన్ మరో రెండు నియోజక వర్గాలపై ఫోకస్ పెట్టినట్లుగా సమాచారం అందుతోంది.

**ఎంపిలకు ఎమ్మెల్యే అభ్యర్థులలను ఎంపిక చాన్సు ఇవ్వనున్నారా..?**

ఎంపిల పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజవర్గాలలో పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేసుకునే ఛాన్సు ఉంటుందేమోనన్న చర్చ జరుగుతోంది.ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపిక చేసే బాధ్యత పార్టీ అధినేతదే అయినప్పటికీ ఎమ్మెల్యేల ఆర్థిక లావాదేవీలు మొత్తం ఎంపి కనుసన్నలలో జరుగుతుందనుటంలో ఏ మాత్రం సందేహం లేదు.ఒక వేళ ఎమ్మెల్యే అభ్యర్థులు సరైన వారు కాకపోతే ఎంపి ఓటల్లక కూడా తేడా వస్తే గెలుపులో కూడా తేడా వచ్చే అవకాశం ఉంది. ఈ నేథ్యంలో ఒకటీ, రెండు నియోజకవర్గఅలకు సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపిక చేసుకునే బాధ్యత ఎంపి అభ్యర్థులకు ఇస్తే ఎలా ఉంటుందన్న కోణంలో కూడా వైసిపి అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. 2009లో గురజాల, పెదకూరపాడు, సత్తెనపల్లి, వినుకొండ, చిలకలూరిపేటలో అభ్యర్థులను మార్చారు. 2029 లో నర్సరావుపేట ఎంపిగా వల్లభనేని బాలశౌరి ఎంపి అభ్యర్థిగా ఉన్నప్పుడు పార్లమెంట్ పరిధిలో నలుగురు అసెంబ్లీ అభ్యర్థులనుమార్చాలని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని బాలశౌరి కోరడంతో గురజాలలో సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న జంగాకృష్ణమూర్తి, వినుకొండ సిటింగ్ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు. చిలకలూరిపేట సిటింగ్ ఎమ్మెల్యే అయిన మర్రి రాజశేఖర్‌ను మార్చివూశారు. అదే విధంగా అప్పుడు పెదకూరపాడు నియోజకవర్గం టిక్కెట్ నాశించిన ప్రస్తుత మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఆశించారు. ఆయనను కాదని బెంగుళూరు ఉంటున్న పఠాన్ నూర్జహాన్‌ను పెదకూరపాడు తీసుకువచ్చారు.దీంతో ముగ్గురు సిటింగులు, ఒకరు కొత్తవారు కావడంతో ఓటర్లు బాలశౌరికి దిమ్మతిగే షాక్ ఇచ్చారు. అప్పుడు బాలశౌరి టిడిపి అభ్యర్థి వేణుగోపాలరెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. ఈనేపధ్యంలో జగన్ కూడా అదే పంథాను అనుసరిస్తారా..?లేదా అన్న భావన వ్యక్తమవుతోంది.ఈ దఫా నర్సరావుపేట ఎంపిగా లావు కృష్ణదేవరాయలు ఉంటాడా..? లేదా అన్న సందేహంలో వైసిపి శ్రేణులు ఉన్నారు. ఆయన కాకుండా నర్సరావుపేట ఎంపిగా ఎవరు ఉన్నా ఇబ్బందులు ఉంటాయన్న భావన కూడా వ్యకమవుతోంది.ఒక వేళ లావు కృష్ణదేవరాయలును అసెంబ్లీ బరిలో నిలబెడితే ఎక్కడి నుంచి పోటీచేయించాలా అన్న కోణంలో కూడా వైసిపి అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.ఏడు నియోజకవర్గాలలో కృష్ణదేవరాయలును ఎక్కడి నుంచి పోటీ చేయించినా ఆయన గెలుపు తథ్యమనే భావన వ్యక్తమవుతోంది.

## చరిత్ర సృష్టించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల రూరల్ , మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన సందర్భంగా పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వయసులోనే పార్టీని ఏర్పాటు చేసి ఎంతో కష్టపడి పార్టీని అధికారంలోకి తెచ్చారన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత పలు శాశ్వత సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించి వారి మనసుల్లో స్థానం సంపాదించారన్నారు. ఆంధ్ర రాష్ట్ర రూపురేఖలను మారుస్తూ దూసుకెళ్తున్నారన్నారు. ప్రత్యేకంగా పల్నాడులో మెడికల్ కాలేజీ, బైపాస్ రోడ్డు పనులు, శాశ్వత తాగునీటి పథకం, స్కూళ్ల అభివృద్ధి, నియోజవర్గంలో సుమారు రూ.3500 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్మీ సైనికుని పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కాసు





పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన చిన్నపోతుల ఉదయ భాస్కర్ సిఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గా ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో మరణించారు.చనిపోయిన భారత సైనికుడు,చిన్న పోతుల ఉదయభాస్కర్ పార్థివ దేహాన్ని పట్టణానికి తరలించి కర్మభూమిలో అధికార లాంఛనాలతో సైనిక వందనంతో పాటు ఖననం నిర్వహించే ముందు,జాతీయ పతాకాన్ని అందజేసి, ఉదయభాస్కర్ మృదేహాన్ని సెల్యూట్ తో గౌరవ వందనం మిలటరీ సిబ్బంది తెలియపరిచారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్వయంగా కర్మభూమికి వెళ్లి సైనికుడి పార్థివ దేహం మీద పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

## సివిల్ ఎస్సై గా సెలెక్ట్ అయిన సాయి కళ్యాణ్



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఎస్సై ఫలితాల్లో సివిల్ ఎస్సైగా మాచర్ల పట్టణానికి చెందిన ఉప్పు సాయికళ్యాణ్ ఎంపికయ్యారు. పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యసించి, ఇంటర్మీడియట్ పల్నాడు జూనియర్ కళాశాల, తదుపరి డిగ్రీ బీఎస్సీ కెమిస్ట్రీ,ఎమ్మెస్సీ కెమిస్ట్రీ వరకు చక్రధర్ డిగ్రీ కళాశాలలో సాయి కళ్యాణ్ విద్యనుఅభ్యసించారు. కళాశాలలో మొదటి నుంచి మంచి మార్కులతో ముందు ఉంటూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విడుదల చేసిన ఎస్సై ఉద్యోగం కోసం దరఖాస్తు చేసి మొదటి ప్రయత్నంలోనే సివిల్ ఎస్సై సాధించారు.చిన్ననాటి నుండి మేనమామ వేముల శ్రీనివాసరావు (విఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు) ప్రోత్సాహం సహకారంతో, మరియు తన తల్లి ఉప్పు మహాలక్ష్మి ప్రోద్బలంతో తనకు ఇష్టమైన ఎస్సై ఉద్యోగం సాధించానని సాయి కళ్యాణ్ తెలియజేశారు. సాయి కళ్యాణ్ మొదటినుంచి విఎన్ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ సామాజిక సేవ చేస్తూ, అవసరమైన వారికి రక్తదానం చేస్తూ ఇతరులకు సహాయకారిగా ఉన్నారు.మొదటి ప్రయత్నంలోనే చిన్న వయసులోనే సివిల్ ఎస్సై సాధించిన మాచర్ల పట్టణ యువకుడు సాయి కళ్యాణ్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

# యువగళం తెదేపాకు ముగింపు సభ: అంబటి



- లోకేష్...నాయకత్వ మెటీరియల్ కాదు
- వాగ్దానాలు అమలు చేయని బాబును నమ్మే పరిస్థితి లేదు
- పవన్ కు భారీ ప్యాకేజీ ఇచ్చి జన సమీకరణకు షో చేసారు
- నిత్యజీవితంలో అలవాటైన రహస్యసంసారం రాజకీయాల్లోనూ చేస్తున్న పవన్
- ముఖ్యమంత్రి జగన్ను మార్చడం ఎవరివల్లా కాదు
- పవన్ , చంద్రబాబుల ప్రతిపక్ష హోదాను మార్చడం సాధ్యం కాదు.

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: పోలిపల్లి లో జరిగిన "యువగళం సభ తెలుగుదేశం పార్టీకి ముగింపు సభ " అని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. గురువారం ఆయన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ యువగళం పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన జనసేన,తెదేపాల సంయుక్త సభ తుస్సుమందని ఆరోపించారు. ఎంతమంది వస్తారని ప్రచారం చేశారో, ఎంతమంది వచ్చారో, మధ్యలో ఎంతమంది వెళ్లిపోయారో, ఎవరి ప్రసంగాలు విన్నారో ఆ పార్టీ బాధ్యులు సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.వ్యతిరేక ఓటు చీలకూడదని కలిసి పోటీ చేస్తామని ప్రకటించిన పవన్ అసలు చంద్రబాబు నాయుడుతో ఎప్పుడు విడిపోయారని ప్రశ్నించారు.కనీసం పంచాయతీలో కూడా గెలవని నారా లోకేష్ పంచాయతీరాజ్ మంత్రి అయ్యాడని పవన్... లొకేషన్ విమర్శించాడనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. పాదయాత్ర చేసిన జగన్ ముఖ్యమంత్రి అయ్యాడని, లోకేష్ ఏమవుతాడో, పాదయాత్రలో ఏం తెలుసుకున్నాడో ,సమస్యల పరిష్కారం ఎలా చేస్తున్నాడో వివరించలేదన్నారు. లోకేష్ నాయకత్వ, ముఖ్యమంత్రి అయ్యే మెటీరియల్ కాదని చురకలాంటించారు. పవన్ కళ్యాణ్ తన కేడర్ను మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు ముఖ్యమంత్రిని అని మాట్లాడుతున్న పవన్ మాట్లాడుతున్నారని,పవన్ చంద్రబాబు నాయుడుల ప్రతిపక్ష హోదాను మార్చడం ఎవరి సాధ్యము కాదన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంతకాలం జగనే ముఖ్యమంత్రి అవుతాడని స్పష్టం చేశారు. తాడేపల్లి "ప్యాలెస్ తలుపులు పగలకొడతామని ఆర్భాటంగా ప్రకటిస్తున్నారని".. అసలు రాష్ట్రములో వీళ్ళకి ఇళు ,, తలుపులే లేవని చురకలాంటించారు. తెలంగాణలో బిజెపితో కలిసి పోటీ చేసిన పవన్ కళ్యాణ్ అక్కడ పొత్తులో ఉండి ఆంధ్రాలో తెలుగుదేశంతో కలిసి పోటీ చేస్తూ .."పొత్తుకు అమిత్ షా ఆశీర్వాదం" కోరానని ప్రకటిస్తున్నాడని ఇదేమి విధానాలంటూ మండిపడ్డారు. తన నిత్యజీవితంలో అలవాటైన రహస్య సంసారాలను రాజకీయాల్లో కూడా చేస్తున్నాడని అంబటి నిప్పులు చెరిగారు. చంద్రబాబు నాయుడు హామీలను ప్రజల నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్ని వాగ్దానాలు చేసినా జనం నమ్మరని ఇది నీ చరిత్ర అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాడని గుర్తు చేశారు. జనవరి ఒకటో తేదీ నుంచి సామాజిక పింఛన్ రూ. 3000 లు చేసి అందిస్తున్నామన్నారు. జగన్ ను దూషించడం కోసమే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ , బాలకృష్ణ ,లోకేష్ లు ఈ సభ ఏర్పాటు చేశారని అందుకే అది తుస్సుమందని ఎద్దేవా చేశారు. యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రంలోని ఏరియా వైద్యశాలలో 1000 మందితో రక్తదానం ఇచ్చే ఏర్పాట్లు చేసామని వివరించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కాసు





పిడుగురాళ్ళ రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కరాలపాడు గ్రామంలో పలు అభి. వృద్ధి కార్యక్రమలకు డిఎం ఎఫ్ నిధులు రూ.40.00లక్షలతో ముస్లిం కాలనిలో సిమెంట్ సైడు కాలువలు,సిమెంట్ రోడ్డులు ప్రారంభత్సవాలు,రూ.75.00 లక్షలతో జల జీవన్ మిషన్ కింద ఇంటి ఇంటికి మంచి నీటి కుళాయి కనెక్షన్ కార్యక్రమమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి విచ్చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టిజీవి కృష్ణ రెడ్డి,మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముడేల వెంకటేశ్వరరెడ్డి,మాజీ జడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు ముడేల శ్రీనివాసరెడ్డి,ముడేల సుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ ముడేల కోటిరెడ్డి,షైక్ పెంటు, షైక్ గౌషరిప్, అక్కినపల్లి రమేష్, భూమిరెడ్డి యల్లారెడ్డి,కాపర్తి వెంకటేశ్వర్లు,పందిళ్ల వెంకటరెడ్డి,చల్లా కోటిరెడ్డి,చల్లా చిన్న పుల్లారెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# జగన్ ఓటమిని ఖాయం చేసిన లోకేష్ యువగళం విజయం: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి పట్టిన వైకాపా గ్రహణం వీడే క్షణాలు దగ్గర పడుతున్నాయని, జగన్ ఓటమిని ఖాయం చేస్తూ ప్రభంజనంలా సాగిన యువగళం ముగింపు సభే అందుకు నిదర్శనమని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అధికారమదంతో ఇంతకాలంగా విర్రవీగిన జగన్‌కు ఇప్పటికే లోకేష్ ఓటమిభయాన్ని పరిచయం చేశారని, ఇకపై తెలుగుదేశం ప్రతి అడుగుకి తాడేపల్లి ప్యాలెస్‌లో గుండెలు అదరడం ఖాయమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. యువగళం ముగింపు సభ విజయవంతం కావడంపై చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. జగన్ అహంకారం – ప్రజల ఆత్మగౌరవం మధ్య మొదలైన యుద్ధంలో తెలుగుదేశం పార్టీ – జనసేన కూటమి అఖండ విజయం సాధించబోతోంది అన్నారు. యువగళం – నవశకం బహిరంగ సభ వేదికపై నుంచి చంద్రబాబు, లోకేష్, పవన్ గర్జనలు జగన్‌కు పూర్తిగా నిద్ర దూరం చేశాయని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. పోలిపల్లి పొలికేకతో వాళ్లకు కళ్లు బైర్లు కమ్ముతున్నాయని, ఇక కోలుకునే అవకాశం కూడా రాదన్నారు. నవశకం సమరనాదంతో వైకాపా మంత్రులు కూడా మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారని చురకలు వేశారు. రాజకీయాల్లో ఎవరు ఎవరితో పొత్తులు పెట్టుకుంటే వాళ్లకెందుకు, ఎవరి సభల్లో ఎవరు పాల్గొంటే ఎందుకు ఉలుకుపాట్లు అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రజల్ని నమ్మించి మోసం చేసిన కారణంగా ఇప్పుడా పార్టీ వైనాట్ 175 అన్న పరిస్థితుల నుంచి పోటీ చేయడానికి 175 మంది అభ్యర్థుల్ని వెతికి పట్టుకోవడానికి అవస్థలు పడే దుస్థితికి చేరిందన్నారు. లోకేష్, చంద్రబాబు, పవన్ కల్యాణ్ పూర్తిస్థాయిలో ఎన్నికల వ్యూహాలపై పనిచేయడం మొదలు పెడితే జగన్ పరిస్థితి తలచుకోవడానికిజాలి వేస్తోందన్నారు. వైకాపా దగాకోరు పాలన, ప్రజల్లో గూడు కట్టుకున్న ప్రభుత్వ వ్యతిరేకతలపై ప్రశాంత్ కిషోర్ ఐప్యాక్ టీం కూడా జగన్‌కు వాస్తవాలు వివరించిందని, రానున్న ఎన్నికల్లో వైకాపా గెలుపు అసాధ్యమన్నారు. ఇంతకాలంగా అబద్ధాలు, విపక్షాలపై అభాండాలతో రోజులు నెట్టుకు వచ్చారని, ఇక ఆ అవకాశం లేదన్నారు. ఎన్నికలకు మరో 3 నెలలు కూడా లేని తరుణంలో జగన్ నిజస్వరూపాన్ని ప్రజలందరూ అర్థం చేసుకున్నారని ప్రత్తిపాటి తెలిపారు. అందుకే జగన్ ఇక ఎన్ని వేషాలు వేసినా ఓటమి నుంచి తప్పించుకునే ప్రసక్తే లేదన్నారు. జగన్ గానీ, వైకాపా నాయకులు గానీ ఏ మొహం పెట్టుకుని ప్రజల ముందు వెళ్లి ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. జగన్ నాలుగేళ్ల 9 నెలల పాలనలో వైఫల్యాలే తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి విజయానికి బాటలు వేయబోతున్నాయని స్పష్టం చేశారు.

## మైనింగ్ గురించి తక్షణమే చర్యలు తీసుకోవాలి



కారంపూడి, మేజర్‌న్యూస్: జనసేనపార్టీ మాచర్ల నియోజక వర్గం సమన్వయకర్త రామాంజనేయులు ఆధ్వర్యంలో దాచేపల్లి లో ఉన్నటువంటి గనులు మరియు భూగర్భ శాస్త్ర అసిస్టెంట్ డైరెక్టర్ వారికి, కారంపూడి మండలం పెట్టసన్నిగండ్ల గ్రామం లోని జరుగుతున్న మైనింగ్ గురించి తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అధికారుల వారికి విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నక్షత్రపు ప్రసాదు, కారంపూడి మండల అధ్యక్షుడు కేసనపల్లి కృష్ణబాబు, మాచర్ల మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబ శివరావు, వెల్దుర్తి మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య, సైదావలీ, చెన్న కేశవులు, లక్ష్మయ్యా, సిరిగిరి మణికంఠ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగన్ కన్మదిన వేడుకలు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని జ్ఞానేశ్వర ఫౌండేషన్ కార్యాలయంలో ఆసంస్థ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్ర మంలో చైర్మన్ జాన్ సైదాతో పాటు చిలకలూరిపేట ఎంపీపీ దేవినేని శంకర్రావు, మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఏవిఎం సుభాని, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లెద్దు చిన్నా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యగ్నేశ్వర్ రెడ్డి, పోతవరం సర్పంచ్ భాష మేస్త్రి, కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, కరీముల్లా, గొంటూ శ్రీనివాసరెడ్డి, మానుకొండ శేషు రెడ్డి, జిలానీ, బుజ్జి, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఏసు చూపిన సన్మార్గం ఆచరణీయం: యువనేత కోడెల శివరాం

సెమీ క్రిస్మస్ వేడుకల్లో యువ నేత డాక్టర్ కోడెల శివరాం వెల్లడి



సత్తెనపల్లి మేజర్‌న్యూస్: లోకాన్ని సన్మార్గంలో నడపడంలో ప్రభువు యేసు చూపిన సన్మార్గం ఎంతో ఆచరణీయమై నదని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువ నేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి సహకారంతో, యువ నేత డాక్టర్ కోడెల శివరాం నేతృత్వంలో బుధవారం సత్తెనపల్లి పట్టణంలోని కోడెల కార్యాలయం వద్ద సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమాన్ని అన్న నందమూరి తారకరామారావు, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావుల విగ్రహ ప్రతిమలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రారంభించారు. అనంతరం మత పెద్దలు ఏసుప్రభు యొక్క గొప్పతనాన్ని ఆయన చూపిన మార్గాన్ని గురించి వివరించి ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ తన తండ్రి, నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద్ రావుకు బడుగు బలహీన వర్గాల ప్రజలు అంటే అమితమైన ప్రేమని వారి సంక్షేమానికి వారి ప్రాంతాల అభివృద్ధికి అనేక నిధులను ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో సుభిక్ష పాలన రావాలని ఆ ఏసుప్రభుకు ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్టు యువనేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం చేసి కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని క్రిస్మస్ కానుకలను అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మీ వెంటే మేముంటాం.. శివరామన్న.. మీకు తోడుగా నిలబడతాం.. అండగా నిలుస్తామంటూ తెలిపారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమ..శాంతి.. కరుణ సమాధానం ఇదే క్రిస్మస్ సందేశం



పెదకూరపాడు మేజర్ న్యూస్: ప్రేమ, శాంతి, కరుణ సమాధానం.. ఇదే క్రిస్మస్ సందేశం అని, జనులంతా ఆచరించాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి పేర్కొన్నారు. నియోజకవర్గ, మండల కేంద్రమైన పెద్దకూరపాడులోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు సిస్టర్ వేలంగిణీ జ్యోతి ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ మరియు సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు తాడిపత్రి జ్ఞానమ్మ 149వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ మరియు సెంటెన్స్ సంస్థల వ్యవస్థాపకురాలు జ్ఞానమ్మ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో, మరియు విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు స్పెషల్ మార్చి ఫాస్ట్ ద్వారా వసంత కుమార్‌కి ప్రత్యేక స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా వసంతకుమారి మాట్లాడుతూ శత్రువుల పట్ల కూడా క్షమాగుణం కలిగి ఉండాలని క్రీస్తు సందేశమిచ్చారన్నారు. క్రీస్తు చూపించిన మార్గంలో నడిస్తే.. ప్రపంచమంతా ప్రేమ మయంగా మారుతుందన్నారు. విద్యార్థులు బాల్య దశ నుండే ప్రేమ, దయా, కరుణ కలిగి సాటివారికి సాయం చేసే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యతో పాటు క్రమశిక్షణను, మంచి చెడులను విద్యార్థులకు తెలియపరచాలన్నారు. అప్పుడే సంస్కారవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బందికి సెమీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రేమ పూర్వకమైన విందులో అందరితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవహారం నిర్వహించిన అంగన్వాడీలు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారానికి 10వ రోజుకు చేరింది. ఇన్ని రోజులుగా తాము పోరాడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, తమను విస్మరించడం ద్వారా సమస్య రోడ్డుపైకి నెట్టిందని అంగన్వాడీలు ఆవేదనకు గురయ్యారు. అయినా తాము వెనక్కు తగ్గబోమని, ప్రభుత్వం దిగొచ్చే వరకూ ఉద్యమిస్తామని ఉద్ఘాటించారు. తమ పోరాటానికి మద్దతుగా నిలవాలని ప్రజల్ని కోరుతూ పట్టణంలోని పోలీస్ స్టేషన్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో అంగన్వాడీలు తమకు అనేక హామీలు ఇచ్చిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చివరికి తమ బతుకుల్ని రోడ్డు మీద పడేశారంటూ ప్రజలవద్దకెళ్లి జోలె పట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సి.ఐ.టి.యు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి మాట్లాడుతూ మహిళా సాధికారతను తామే సాధిస్తామని గొప్పలు చెప్పే సిఎంకు అంగన్వాడీల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. ప్రభుత్వం బేషజాలు వీడాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రూ.26 వేల కనీస వేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని కోరారు. అప్పటి వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమ్మె శిబిరాన్ని ఎ.పి.ఎఫ్.టి.యు నాయకులు వి రాంబాబు, బీసి సంఘం నాయకులు ఎడవల్లి కొండలు, కోటేశ్వరరావు, కొక్కెర కొండలు, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాసిం సైదా, శ్రీను సందర్శించి మద్దతు తెలిపారు. సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు బి.నాగేశ్వరరావు, సీతారామయ్య, షేక్ బాబు, అంగన్వాడి నాయకులు డి శాంతమణి, హజ్రా, పద్మ సుహాసిని, సుజాత, శివరంజని, ఊర్మిళ, కవిత పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన యువ గళం పాదయాత్ర

ప్రభుత్వం పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టించింది

పాదయాత్రలో లోకేష్ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు

వైసిపి తలకిందులుగా తపస్సు చేసిన అధికారంలోకి రాదు

మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు



వినుకొండ, మేజర్‌న్యూస్:

యువ గళం పాదయాత్ర రాజకీయాల్లో ఒక సంచలనమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువగళం పాద యాత్రకు అనేక అడ్డంకులు, అవరోధాలు కల్పించడంతోపాటు తప్పుడు కేసులు పెట్టినప్పటికీ లోకేష్ పాదయాత్ర 3132 కిలోమీటర్లు సాగిందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లోకేష్ యువగళ్ళం పాద యాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. పాదయాత్ర ముగింపు సభకు ఐదు లక్షల పైగా ప్రజలు తరలి వచ్చారని అన్నారు. వేదికపై చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్, బాలయ్య బాబును చూసిన ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయని చెప్పారు. వైసిపి నిర్వహిస్తున్న బస్సు యాత్రకు స్పందన కరువైందని చెప్పారు. జగన్ తలకిందులుగా తపస్సు చేసిన మరో రెండు నెలల్లో జగన్ ప్రభుత్వం కూలి పోవడం ఖాయమన్నారు.

వై నాట్ 175 అన్న ముఖ్యమంత్రికి నేడు పలు నియోజక వర్గాల్లో క్యాండిట్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. తెలుగు దేశం, జనసేన కూట మికి 160 పైగా ఎమ్మెల్యే సీట్లు వస్తాయని చెప్పారు. జగన్ అని వర్గాల ప్రజలను మోసం చేశారని అలాగే ఉద్యోగులను కూడా మోసం చేసినట్లు చెప్పారు. విశాఖపట్నంలో నిర్వహించిన సభ లాంటివి రాష్ట్రంలో మరో మూడు ప్రాంతాల్లో జరగబోతున్నాయని అన్నారు. లోకేష్ పాద యాత్ర ప్రారంభించే నాడు అనేకమంది పలు రకాలుగా విమర్శలు చేశారని అయితే వారి విమర్శలను పటా పంచలు చేస్తూ యువగలం పాదయాత్ర కొనసాగిందన్నారు. 92 నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్ర చేసినట్లు చెప్పారు. పాదయాత్రలో లోకేష్ అనేక సమస్యలను తెలుసుకున్నారని అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. వినకొండ నియోజకవర్గంలో ఇంటింటికి మంచినీటి కొళాయి ఏర్పాటు అలాగే ఊరకపుడిశాల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తారని పేర్కొన్నారు. జగన్ పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చి ఒకటి కూడా నెరవేర్చకుండా మాట తప్పారని ఆరోపించారు. యువగళం బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు చెప్పారు. సమావేశంలో 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, పివి సురేష్ బాబు, పల్ల మీసాల దాసయ్య తోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





- హాస్పటల్లో రక్తదాన శిబిరం
- రోగులకు పండ్లు పంపిణీ
- అర్హులకు ఇండ్ల పట్టాలు పంపిణీ
- ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆధ్వర్యంలో పండగ వాతావరణం తలపించిన నరసరావుపేట

నరసరావుపేట, మేజర్‌న్యూస్: నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ అభిమానులు, కార్యకర్తలు, స్థానికులు జన్మదిన వేడుకలను పండగ వాతావరణంలా జరుపుకున్నారు. అనేక చోట కేక్ కట్ చేశారు. రక్తదాన శిబిరాలు నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలో ర్యాలీ చేసారు. సభలు సమావేశాలు నిర్వహించారు. అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. నరసరావుపేట నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి ఘనంగా కేక్ కటింగ్ చేశారు. లింగంగుంట్ల ప్రభుత్వ ప్రభుత్వ హాస్పిటల్లో రక్తదాన శిబిరంలో నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8, 9 తరగతులు చదివే విద్యార్థులకు ఉచిత ట్యాబ్ లు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని వివిధ వార్డులకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక ప్రకాష్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రకాష్ నగర్ రిక్షా సెంటర్ లోనే వైయస్ విగ్రహం వద్ద కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు. అదేవిధంగా హాస్పటల్లోనే పేషెంట్లకు పార్టీ నేతలతో కలిసి బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు అనంతరం టౌన్ హాల్ లో నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన 8, 9 తరగతులు చదివే విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమంలో నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ , జిల్లా అధికారులు మరియు ఉపాధ్యాయులు చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోనే వివిధ వార్డులకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మండల కన్వీనర్లు, జడ్పిటిసిలు, సర్పంచులు, వార్డు ఇన్చార్జిలు, పెద్ద ఎత్తున మహిళలు, సచివాలయ కన్వీనర్ లు, సచివాలయ గృహసారధులు, గోపిరెడ్డి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్టారెడ్డి, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణి చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పార్టీ నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు.

**18 వ వార్డులో**

నిర్మాణం చేపట్టిన తెలుగు బాప్టిస్టు క్రీస్తు కళ్యాణ మండపాన్ని ప్ ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ప్రారంభించి, నియోజకవర్గంలోని 400 మంది చర్చి పాస్టర్లకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఎపి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా ఏర్పాటు చేసుకుని పాలన చేస్తున్నట్లు వివరించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మర్కొండారెడ్డి యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, బత్తుల ఏడుకొండలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాలల ఖో-ఖో మహిళల పోటీలు




నరసరావుపేట,మేజర్‌న్యూస్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల ఖో-ఖో (మహిళలు) టోర్నమెంట్ 2023-24 మరియు యూనివర్శిటీ టీమ్ ఎంపిక 2023-24 సంవత్సరానికి సంబంధించి మేదరమెట్ల అంజమ్మ మస్తాన్ రావు ఫార్మసీ కళాశాలలో గురువారం ప్రారంభమయ్యాయి. పల్నాడు మొదటి రోజులో భాగంగా ముఖ్య అతిథులుగా గుంటూరు జిల్లా మాజీ ఖో-ఖో అసోసియేషన్ సభ్యులు డీ కోటేశ్వరరావు , పి రావు కిషోర్ రిటైర్డ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్ పాల్గొని విద్యార్థులకు తమ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ మేదరమట్ల రామ శేషగిరిరావు, కృష్ణవేణి ఇంజనీరింగ్ కళాశాలల డైరెక్టర్ డి శ్రావ్య , ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రసాద్ రావు , కే ఎస్ పి ఆర్ బి ఈ డి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె మంగేశ్వరి , ధనలక్ష్మి కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అని, అలానే చదువుతో పాటు ఆటపాటలతో ముందుండాలని తెలియజేశారు. ఈ పోటీలకి యూనివర్సిటీ నుంచి పరిశీలకులుగా సి హెచ్ వెంకటరావు , సెలక్షన్ కమిటీ మెంబర్స్ గా డాక్టర్ కే అరుణా సుజాత, ఈ ఆదిబాబు వ్యవహరిస్తున్నారని తెలియజేశారు. ఈ పోటీల్లో మొదటి రోజులో భాగంగా గుంటూరు ప్రకాశం జిల్లాల నుంచి మొత్తం తొమ్మిది టీంలు పాల్గొనగా అందులో కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ నరసరావుపేట, నాగార్జున యూనివర్సిటీ కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, జి సి అండ్ వైపిఎన్ డిగ్రీ కాలేజ్ కనిగిరి లీగ్ దశకు చేరుకున్నాయని తెలియజేశారు.

# పేదల ఆర్థిక భరోసా కు... "కలాం చేయూత"



- వెలుగూరి సేవలు స్పూర్తిదాయకం
- శరత్ ఆధ్వర్యంలో తోపుడుబండ్ల పంపిణీ లో మంత్రి అంబటి

సత్తెనపల్లి రూరల్ , మేజర్‌న్యూస్: దారిద్ర రేఖకు దిగువున ఉన్న పేదలు ఒంటరి మహిళలకు ఆర్థిక ప్రోత్సాహాన్ని , భరోసాను కల్పించేలా చేయూతనందిస్తున్న వెలుగూరి సేవలు స్పూర్తిదాయకమని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. ప్రతి ముఖ్యమైన తేదీలలో " కలాం చేయూత " పేరుతో ఆర్యవైశ్య ప్రముఖులు , వైఎస్ఆర్సిపి నాయకులు వెలుగురి శరత్ ఆధ్వర్యంలో పేద వర్గాల కుటుంబాలకు ఆర్థిక ప్రోత్సాహానిస్తే వస్తువులు , యంత్రాలు ,తోపుడు బండ్లను ఆయన అందిస్తూ ఉంటారు . దీనిలో భాగంగా ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియా వైద్యశాలలో పట్టణంలోని భావనారి సీతారామయ్య , యేసు పోగు దేవకుమారులకు టిఫిన్ బండి , తోపుడుబండ్లను మంత్రి అంబటి చేతుల మీదుగా అందించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు దాతలు అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా వెసులుబాటు కల్పించుకునేలా కష్టపడి పని చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు, గుంటూరు మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళి, రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాసరావు, వాణిజ్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ , గుంటూరు జానీ, కొత్త రామకృష్ణ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా "అతుకూరి" పుట్టిన రోజు వేడుకలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి మున్సిపల్ మాజీ వైస్-చైర్మన్ అతుకూరి నాగేశ్వరావు పుట్టినరోజు వేడుకలు పట్టణంలోని మూడో వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పట్టణ పార్టీ నాయకులు, వార్డు కమిటీ సభ్యు లు, అభిమానులు హాజరయ్యారు. కేక్ కట్ చేసి పూల మాలతో సత్కరిం చారు. పార్టీకి మంచి కార్యకర్త నాగేశ్వరావు అని కొనియాడారు. ఇలాంటి నాయకులే పార్టీకి అసలైన బలమని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు పురుషోత్తం నాయుక్, గొల్లపల్లి వీరాంజనేయులు, కిరోసిన్ సైదా, ముసిని బాబు, రాంబాబు, బంగారు రెడ్డి, కరీముల్లా, పాల్గొన్నారు.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

## ప్రాక్టీస్ ప్రశ్నలు

(గత వారం తరువాయి...)

**21. ఏడో ప్రణాళిక రూపకర్త ఎవరు?**
ఎ. మన్మోహన్ సింగ్, వకీల్ & బ్రహ్మానందం
బి. డి.పి.థర్ సి. మధు దండావతే
డి. కె.సి. పంత్
జవాబు : ఎ

**22. 7వ పంచవర్ష ప్రణాళిక అమలుకు నాయకత్వం వహించిన పార్టీ ఏది?**
ఎ. జనతా పార్టీ బి. నేషనల్ పీపుల్స్ పార్టీ
సి. కాంగ్రెస్ పార్టీ డి. ఏదీకాదు
జవాబు : సి

**23. 7వ ప్రణాళికలోనమోదైన వృద్ధిరేటు శాతం?**
ఎ. 6.01% బి. 6.03%
సి. 6.05% డి. 6.07%
జవాబు : ఎ

**24. 7వ ప్రణాళికలో అధిక వనరులు కేటాయించిన రంగం**
ఎ. వ్యవసాయం & నీటిపారుదల
బి. శక్తి (విద్యుత్) సి. పరిశ్రమలు & ఖనిజాలు
డి. సాంఘిక సేవలు
జవాబు : బి

**25. ఏ ప్రణాళికను 'రాజీవ్ వ్యూహంగా' పేర్కొంటారు?**
ఎ. 5వ ప్రణాళిక బి. 6వ ప్రణాళిక
సి. 7వ ప్రణాళిక డి. 8వ ప్రణాళిక
జవాబు : సి.

**26. 7వ ప్రణాళికలో ఏ అంశానికి ప్రాధాన్యత ఇవ్వబడినది?**
ఎ. సత్వర, సుస్థిర మరింత సమ్మిళిత వృద్ధి
బి. పేదరిక నిర్మూలన, స్వావలంబన
సి. మానవ వనరుల అభివృద్ధి
డి. ఆహారం-పని-ఉత్పాదకత జవాబు : డి

❍ **వివరణ :**
ఏడవ ప్రణాళిక (1985-90) :
ప్రణాళికా కాలం : 1985-90

❍ **ప్రణాళిక సంఘం అధ్యక్షులు :**
1. రాజీవ్ గాంధీ, (2) వి.పి.సింగ్
ఉపాధ్యక్షులు : మన్మోహన్ సింగ్

❍ **ప్రణాళిక వ్యూహకర్తలు :** మన్మోహన్ సింగ్, వకీలు & బ్రహ్మానందం

❍ ప్రణాళిక లక్ష్యం : ఆహారం - పని - ఉత్పాదకత
వృద్ధిరేటు లక్ష్యం : 5%
నమోదైన వృద్ధి రేటు : 6.01 %
ఈ ప్రణాళికకు మరోపేరు : శక్తి ప్రణాళిక, రాజీవ్ వ్యూహం, దీర్ఘదర్శి ప్రణాళిక
ఈ ప్రణాళిక తలసరి ఆదాయ వృద్ధిరేటు : 3.7%
ఈ ప్రణాళిక వ్యయం : రూ. 2,18,730 కోట్లు.

**7వ ప్రణాళిక-లక్ష్యాలు :**
1. ఉపాధి కల్పన, ఉత్పాదకతను పెంచి ఆహారధాన్యాల సరఫరాను పెంచడం.
2. సామాజిక న్యాయం
3. పేదరిక నిర్మూలన
4. స్వావలంబన
5. పేదరిక నిర్మూలన, నిరక్షరాస్యత నిర్మూలన, మౌలిక సదుపాయాల కల్పన

**ఈ ప్రణాళిక ఉప లక్ష్యాలు**
6. విద్య మరియు ఆరోగ్య సౌకర్యాలను మెరుగు పరచడం.
7. గ్రామీణ, పట్టణ పేదప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడం.

**7వ ప్రణాళిక-కేటాయింపులు :**

❍ ఈ ప్రణాళికలో శక్తి (విద్యుత్) పై అధికంగా 28.1% నిధులను కేటాయించారు. వ్యవసాయం మరియు నీటిపారుదల పై 22%, పరిశ్రమలు మరియు ఖనిజాలపై 15.5%, సాంఘిక సేవలపై 15.5% నిధులను కేటాయించారు. విద్యుత్ పై అధిక నిధులను కేటాయించటం వలన 7వ ప్రణాళికను శక్తి ప్రణాళికగా పేర్కొంటారు.

❍ ఈ ప్రణాళికలో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 178 మిలియన్ టన్నులు కాగా ప్రణాళిక ముగింపులో సాధించిన ఉత్పత్తి 171.5 మిలియన్ టన్నులు అయినప్పటికీ, ఆహార ఉత్పత్తి 1985లో 145.6 మిలియన్ టన్నులుండగా 1990 నాటికి 171.5 మిలియన్ టన్నులకు పెరిగింది.

**7వ ప్రణాళిక - వివిధ కార్యక్రమాలు**
1. ఆర్ఎల్ఇజిపిలో భాగంగా పేదవారికి గృహ నిర్మాణం కోసం చేపట్టిన ఇందిరా ఆవాస్ యోజన పథకాన్ని తివారీ కమిటీ సిఫార్సుల ప్రకారంగా భాయిలా పద్ద పరిశ్రమల చట్టాన్ని మరియు సమగ్ర పంటల భీమా పథకాన్ని 1985లో ఏర్పాటు చేసారు.
2. 1986లో రెండవ జాతీయ విద్యావిధానాన్ని ప్రకటించారు. ఇదే సంవత్సరంలో బాల కార్మికుల నిషేధ చట్టం, వినియోగదారుల రక్షణ చట్టం రూపొందించారు.
3. ప్రాథమిక విద్యకై ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్ కార్యక్రమాన్ని, చిన్న పరిశ్రమలకు ఋణ సౌకర్యార్థం 'నేషనల్ ఈక్విటీ ఫండ్'ను, సింగిల్ విండో సిస్టమ్ (మోహన్ కందా కమిటీ సిఫార్సుల మేరకు)ను మొదలైన కార్యక్రమాలను 1987లో ప్రారంభించారు.
4. 1988లో వయోజన విద్య కోసం జాతీయ అక్షరాస్యతా మిషన్‌ను, జాతీయ రహదార్ల అభివృద్ధి సంస్థను, నేషనల్ హౌజింగ్ బ్యాంకు, షేర్వాణి కమిటీ సూచనల మేరకు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామాల్లో నీటిపారుదల కోసం మిలియన్ బావుల పథకాన్ని ప్రారంభించారు.
5. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులను ఏర్పాటు చేసి ప్రతి పేద కుటుంబంలో ఒకరికి 100 రోజుల పని కల్పిస్తూ జవహర్ రోజ్‌గార్ యోజన పథకాన్ని 1989లో ఏర్పాటు చేసారు. ఈ పథకం క్రింద కేంద్ర, రాష్ట్రాలు 80:20 నిష్పత్తిలో ఖర్చును భరిస్తాయి. ఇదివరకు ఉన్న ఆర్ఎల్ఇజిపి మరియు ఎన్ఆర్ఇపి పథకాలను విలీనం చేస్తూ ఈ పథకాన్ని (జెఆర్‌వై) ఏర్పాటు చేసారు. ఏప్రిల్ 1, 1999 నుండి ఈ పథకం, జవహర్ గ్రామ సమృద్ధి యోజనగా మార్చబడింది. తరువాత సెప్టెంబరు 25, 2001 నుండి జవహర్ గ్రామ సమృద్ధి యోజన పథకం సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనలో విలీనం చేయబడింది.
6. ప్రభుత్వం, పట్టణ వ్యవహారాలు మరియు ఉపాధి మంత్రిత్వశాఖ కింద నెహ్రూ రోజ్‌గార్ యోజనను 1989లో ప్రారంభించింది. భారతదేశంలోని పట్టణ పేద ప్రజలకు వేతన ఉపాధి, సూక్ష్మ పరిశ్రమలు మరియు స్కీమ్ ఆఫ్ హౌజింగ్, షెల్టర్ అప్ గ్రేడేషన్ అనే మూడు భాగాల ద్వారా పట్టణాలలోని పేదవారికి ఉపాధి అవకాశాలను అందించడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకాన్ని 1989లో జెఆర్‌వైతో ప్రకటించి 1990 నుండి అమలు చేస్తున్నారు. తరువాత ఈ పథకాన్ని డిసెంబరు 1997లో స్వర్ణజయంతి సహరి రోజ్‌గార్ యోజనలో విలీనం చేయడమైనది.

**వార్షిక ప్రణాళికలు (1990-92) :**

❍ బడ్జెట్‌లోటు వలన విదేశీ చెల్లింపుల సంక్షోభం ఏర్పడింది. దిగుమతుల సరళీకృతం ద్వారా విదేశీ చెల్లింపులు ప్రతికూలంగా మారాయి. ప్రాధాన్యత లేని రంగాల్లో విదేశీ పెట్టుబడులు పెరిగాయి. ఫలితంగా బహుళజాతి సంస్థలు మార్కెట్ పై నియంత్రణాధికారాన్ని ఏర్పరచుకున్నాయి. వడ్డీ చెల్లింపుల కోసం దేశం అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్)పై ఆధారపడాల్సి వచ్చింది. 1991 జులై 24న పి.వి. నరసింహారావు, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ఆర్థిక సంస్కరణలను ఏర్పాటు చేసారు. ఫలితంగా ఎనిమిదో ప్రణాళిక ఆలస్యంగా ప్రారంభమైనది. అందుచేత 1990-92 మధ్య కాలంలో రెండు వార్షిక ప్రణాళికలను (1990-91, 1991-92) అమలు చేసారు. 1990-92 మధ్య కాలాన్ని అనధికార ప్రణాళిక సెలవు అని పిలుస్తారు.

**కార్యక్రమాలు :**
1. దేశంలో మొదటిసారిగా ఋణమాఫీ అమలు కార్యక్రమాన్ని 1990లో ప్రారంభించారు. ఏప్రిల్ 2న స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యస్ఐడిబిఐ) ను స్థాపించారు.
2. 1991, జులై 24న మన్మోహన్ సింగ్, పి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో నూతన ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇదే సంవత్సరంలో నూతన పారిశ్రామిక తీర్మానం మరియు పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడం కోసం అర్బన్ బేసిక్ సర్వీసెస్ ఫర్ పూర్-యుబిఎస్‌పి)ని ప్రారంభించారు. అదేవిధంగా బ్యాంకింగ్ వ్యవస్థలో సంస్కరణల నిమిత్తం ఎం. నరసింహం కమిటీని, పన్నుల సంస్కరణలకు సంబంధించి రాజా చల్లయ్య కమిటీని నియమించారు.

❍ వార్షిక ప్రణాళికల కాలంలో వి.పి.సింగ్, చంద్రశేఖర్ మరియు పి.వి. నరసింహారావులు ప్రధాన మంత్రులుగా ఉన్నారు.

❍ నూతన ఆర్థిక సంస్కరణల మూలంగా ఆర్థిక వ్యవస్థ, ప్రభుత్వ నియంత్రణల నుండి తొలగించబడి ప్రైవేటు రంగం వైపు అడుగులు వేయడం ప్రారంభమైనది.

**ఎనిమిదవ ప్రణాళిక (1992-97) :**

❍ ప్రణాళికా కాలం : 1992-97

❍ ప్రణాళికా సంఘ అధ్యక్షులు : పి.వి. నరసింహారావు, దేవగౌడ, వాజ్‌పేయి, ఐకే గుజ్రాల్

❍ ఉపాధ్యక్షులు : ప్రణబ్ ముఖర్జీ

❍ ప్రణాళికా వ్యూహం : ఎల్.పి.జి. (సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ) నమూనా

❍ ప్రణాళికా లక్ష్యం :మానవ వనరుల అభివృద్ధి
వృద్ధి రేటు లక్ష్యం :5.6%

❍ నమోదైన వృద్ధి రేటు : 6.8%

❍ తలసరి ఆదాయ వృద్ధి రేటు : 4.4%

❍ మొదటి రెండు సం.ల వృద్ధి రేటు : 7.7%

❍ వ్యవసాయం, దాని అనుబంధ రంగాల వృద్ధి రేటు లక్ష్యం : 3.5%

❍ నమోదైన వృద్ధి రేటు : 3.9%

❍ ప్రణాళికా వ్యయం : 7,98,100 కోట్లు

❍ ప్రభుత్వరంగ వ్యయం : 4,34,100 కోట్లు

❍ ఈ ప్రణాళిక మరో పేరు : రావు-మన్మోహన్ ప్రణాళిక

**ముఖ్యాంశాలు :**
1. పరిశ్రమల ఆధునీకరణ ఈ ప్రణాళికలోని ప్రధానమైన అంశం. విద్య, ఆరోగ్య సంరక్షణ, సురక్షితమైన తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించడం ద్వారా మానవాభివృద్ధిని సృష్టించడం.
2. జనాభా నియంత్రణ, పేదరికాన్ని తగ్గించడం, మౌళిక సదుపాయాల అభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధి లాంటి అంశాల్లో పంచాయితీరాజ్, నగరపాలక సంస్థలు, ఎన్‌జిఓ'లను నిమగ్నం చేయడం ద్వారా ప్రణాళికా కార్యక్రమాలను వికేంద్రీకరించడం.
3. నిర్బంధ ప్రాథమిక విద్య, ఉపాధి కల్పన, వ్యవసాయ రంగాభివృద్ధి మరియు మానవ వనరుల అభివృద్ధితో పాటు పేదరికం, నిరుద్యోగ నిర్మూలన మొదలైనవి ప్రధాన అంశాలుగా నిర్ణయించారు.

**8వ ప్రణాళికా కేటాయింపులు :**

❍ ఈ ప్రణాళికలో శక్తి (విద్యుత్) పై అధికంగా 26.6 శాతం, వ్యవసాయం మరియు నీటి పారుదల వసతులపై 21%, రవాణా, సమాచారంపై 18.4% సాంఘిక సేవలపై 18.2%నిధులను కేటాయించారు.

**8వ ప్రణాళిక-వివిధ కార్యక్రమాలు :**
1. 1992లో సెబి (సెక్యూరిటీస్ & ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా)కి చట్టబద్ధతను కల్పించడం జరిగింది. ఇది సెక్యూరిటీల మార్కెట్‌ను నియంత్రించడంతో పాటు సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టే వారి ప్రయోజనాలను పరిరక్షించడంకోసం భారత ప్రభుత్వంచే స్థాపించబడిన చట్టబద్ధమైన నియంత్రణ సంస్థ. స్టాక్‌మార్కెట్ మరియు మ్యూచ్యువల్ ఫండ్స్ ఎలా పనిచేస్తాయో కూడా సెబి నియంత్రిస్తుంది. ఇదే సంవత్సరంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు డిసెంబరు 10న వాఘుల్ వర్కింగ్ గ్రూప్ సూచనల మేరకు రెపో రేటు విధానంను ఏర్పాటు చేసారు. అదేవిధంగా సిత్ర (సప్లయ్ ఆఫ్ ఇంప్రూవ్డ్ కిట్స్ టు రూరల్ ఆర్టిజన్స్)ను ఏర్పాటు చేసారు. ఇది గ్రామీణ చేతి వృత్తుల వారికి మెరుగైన పనిముట్లను అందించే పథకం. ఈ పథకాన్ని 1999 నుండి యస్‌జియస్‌వై (స్వర్ణ జయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన)లో విలీనం చేసారు.
2. మహారాష్ట్రలో 1972-73లో ప్రారంభించబడిన ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ ఆధారంగా ప్రభుత్వం పేదవారికి కనీసం 100 రోజులు పనికల్పించే విధంగా ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్ (ఇఎఎస్)ను 1993లో దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసారు. ఈ పథకం క్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో నిధులను సమకూర్చుతాయి. ఇదే సంవత్సరంలో నిరుద్యోగయువతకు స్వయం ఉపాధికై ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన (పిఎమ్ఆర్‌వై) ను ఏర్పాటు చేసారు. తరువాత 2008లో పిఎమ్ఆర్‌వై మరియు ఆర్ఇజిపి (రూరల్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్)ను పిఎమ్ఇజిపి (ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్)లో విలీనం చేసారు.
3. 1993లో మహిళా సమృద్ధి యోజన (ఎమ్.ఎస్.వై) ను ఏర్పాటు చేసారు. గ్రామాల్లోని మహిళల్లో పొదుపు ప్రవృత్తిని ప్రేరేపించడం ఈ పథకం ఉద్దేశ్యం. గ్రామాల అభివృద్ధికై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ)ను ఏర్పాటు చేసారు. పట్టణ ప్రాంతాల్లో నీటి సరఫరా కోసం యాక్సిలరేటెడ్ అర్బన్ వాటర్ సప్లయి ప్రోగ్రాంను మరియు మొదటి జాతీయ వ్యవసాయ విధానాన్ని ఏర్పాటు చేసారు.
4. సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యంగా 1994లో డిస్ట్రిక్ట్ ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ని ప్రారంభించారు.
5. 1995లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసారు. ఈ పథకాన్ని మొదట తమిళనాడులో 1984లో ఏ.పి.లో, 1995లో దేశవ్యాప్తంగా అమలు చేయడమైనది. గ్రామాల్లో మౌళిక వసతుల అభివృద్ధి కోసం రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను, ఆర్ఐడిఎఫ్ ఏర్పాటు చేసారు. నగరాల్లో పేదరిక నిర్మూలన కోసం ప్రైమ్ మినిస్టర్ ఇంటిగ్రేటెడ్ అర్బన్ పావర్టీ ఎరాడికేషన్ ప్రోగ్రాం (పిఎమ్ఐయుపిఇపి)ను ప్రారంభించారు.
6. జి.వి. రామకృష్ణ అధ్యక్షతన 1996లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను, భూగర్భ జలాల ద్వారా సాగునీటిని అందించడానికి సబ్సిడీతో కూడిన ఋణ సౌకర్యం కల్పించడానికి ఫిబ్రవరి 1997 గంగా కళ్యాణ యోజనను ప్రారంభించారు. ఈ పథకం కింద కేంద్ర, రాష్ట్రాలు 80:20 నిష్పత్తిలో నిధులను సమకూర్చుతాయి. ఇదే సంవత్సరంలో పారిశ్రామిక పునర్నిర్మాణ బ్యాంకు (ఐఆర్‌బిఐ)ను, పారిశ్రామిక పెట్టుబడిబ్యాంకు (ఐఐబిఐ) గా మార్చారు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



పెదకూరపాడు మేజర్‌న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ కార్యాలయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెదకూర పాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సంబ రాలు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్పీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి నిరసన కార్యక్రమం

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: పార్లమెంట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ పై చేసిన వ్యంగ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ మాచెర్ల బిజెపి అధ్వర్యంలో పట్టణంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మాచర్ల అసెంబ్లీ కన్వీనర్ గుమ్మడి నాసరయ్య అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వర రావు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కూని శెట్టి వెంకటేశ్వర్లు, మాచెర్ల పట్టణ అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, మాచెర్ల మండల అధ్యక్షులు సన్నాయిల బ్రహ్మయ్య, ఎస్సీ మోర్చ ఇంఛార్జి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తులకు రక్షణ లేని భూహక్కుల చట్టం

- భూ సమస్యలు రెవిన్యూ నుంచి వచ్చినవే
- రెవెన్యూ చేతిలో మేలు కంటే కీడే ఎక్కువ
- వైసిపి ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని ఉపసంహరించాలి
- రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జాని



దాచేపల్లి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలు ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి కానీ కీడు చేయకూడదని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరలపాటి జానీ అన్నారు. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన భూహక్కుల చట్టం - 23 ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా ఉన్నాయని కరాలపాటి జానీ అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు . వైసిపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక చర్యలు చేపడుతుందని అవి వెంటనే మానుకుంటే మంచిదని జానీ హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేస్తున్న ఈ చర్యలు వైసీపీ ప్రభుత్వానికి తగదన్నారు. భూహక్కుల చట్టం-2023 వలన ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదు. వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఈ చట్టం వల్ల భూవివాదాల పరిష్కారాల బాధ్యత రెవెన్యూ యంత్రాంగం చేతిలో పెట్టడం వల్ల, ప్రజలకు మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుందన్నారు."భూ హక్కుల చట్టం 2023 ను వెంటనే ఉపరించాలని భూమికి సంబంధించిన సివిల్, వివాదాలను ఇప్పటివరకు సివిల్ కోర్టులు విచారించి, తీర్పులు చెప్పేవన్నారు. అయితే భూ సంహిత కేసులు ఎక్కువ కాలం పెండింగ్లో ఉంటున్నాయన్న కారణంగా వీటి సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కుల చట్టం 20 23 ను తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం లోబహిష్టంగా ఉందన్నారు. ఈ చట్టం వలన ఆశ్చర్యకు సామాన్యుడిని తీసివేస్తారు. ఈ చట్టం ప్రకారం భూవిధాలపై సివిల్ కోర్టుకు వెళ్లే అధికారం ప్రజలకు ఉండదు. భూ వివాదాలపై సివిల్ కోర్టులకు బదులు, రాష్ట్రరాష్ట్ర ప్రభుత్వం చే నియమించబడ్డ టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌కు దరఖాస్తు చేసుకోవాలి. వారిచ్చే ఆదేశాలు నచ్చకపోతే ల్యాండ్ టైటిలింగ్ అప్పిలేట్ అధికారికి అప్లై చేసుకోవాలి. ఈ చట్టం ద్వారా భూ ఇతర ఆస్తుల హక్కులను, న్యాయవ్యవస్థ పరిధి నుండి తప్పించి అధికారుల పరిధిలోకి తెచ్చే ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, భూ వివాదాల పరిష్కారం బాధ్యత రెవెన్యూ యంత్రాంగం చేతిలో పెట్టడం వలన ప్రజలకు మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుందని అందుకే ఈ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ చట్టాన్ని అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నాయకులు, తమకు ఇష్టం లేని వారిని, ఇబ్బంది పెట్టే అవకాశం ఉందన్నారు. ఈ చట్టం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది కనుక ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని ఉపహరించుకోవాలని కరాలపాటి జానీ డిమాండ్ చేశారు.

## ఇళ్ల పట్టాల పంపిణీ



నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు. గురువారం నరసరావుపేట టౌన్ హాల్లో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లు అర్హులకు పట్టాలు పంపిణీ చేశారు. ఇక్కుర్తి గ్రామం లేఅవుట్లో 1067 ప్లాట్లను లబ్ధిదారులకు అందించారు. జె సి మాట్లాడుతూ పట్టాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, నరసరావుపేట ఆర్డిఓ శేషి రెడ్డి, తహశీల్దార్ రమణ నాయక్ లు పాల్గొన్నారు.

# కలియుగ పురుషుడు జగన్మోహన్ రెడ్డి

- తండ్రి ఆశయాల మేరకు కుమారుడి అడుగులు
- ప్రజల సంక్షేమమే ఆయన ఎజెండా
- చెప్పినవి చెప్పనివి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి
- మరో 30 ఏళ్ల పాటు ఆయనే మన సీఎం
- జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో జంగా వ్యాఖ్యలు

దాచేపల్లి మేజర్ న్యూస్: దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి విచ్చేశారు ముందుగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ 108 ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆ రోజుల్లో వైద్యం చేయించుకోవాలంటే పేదవారికి తలకు మించిన భారంగా ఉండేదని అనారోగ్యాల పాలై ఎంతోమంది వైద్యం చేయించుకోలేక చనిపోయే వారిని ప్రజల కష్టాలను ఒక డాక్టర్ గా తెలుసుకుని ఆయన అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది ప్రాణాలు కాపాడి ప్రాణదాతగా ప్రజల గుండెల్లో నిలిచారని అలాగే చదువుకునే స్తోమత లేక ఎంతోమంది మంచి తెలివితేటలు గల విద్యార్థులు కూడా చదువు చాలించారు. వారు చదువుకొని రాష్ట్రానికి మంచి భవిష్యత్తుని ఇవ్వాలనే ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలిచారు. అటువంటి మహా నాయకుడు కడుపున పుట్టిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన కన్నా ఇంకా మెరుగ్గా పరిపాలన కొనసాగిస్తున్నారు నవరత్నాలు ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుంది ఆయన ఎన్నికల్లో ముందు చెప్పినవి ఇంకా చెప్పనివి కూడా ఎన్నో చేశారు. అమ్మ ఒడి పథకం ద్వారా చదువుకునే విద్యార్థి కుటుంబానికి 15000 నేరుగా తల్లి అకౌంట్లో వేస్తున్నారు. ఇంకా డ్వాక్రా మహిళలకు చెప్పినట్లుగా రుణమాఫీ నాలుగు విడతలుగా చేసి వారి అభిమానాన్ని చూరగున్నారు అని అన్నారు పిడుగురాళ్ల జెడ్పిటిసి జంగా వెంకట కోటయ్య మాట్లాడుతూ గతంలో పెన్షన్ తీసుకోవాలంటే పదో తారీకు వచ్చినా కానీ వారికి ఇచ్చేవారు కాదని ఈరోజు వాలంటార్ వ్యవస్థ ద్వారా ఒకటో తారీకు కోడి కూసేసరికి అవ్వ తాతలు చేతిలో డబ్బులు పెడుతున్నారని అర్హులైన ప్రతి ఒక్కరు పార్టీలు చూడకుండా పనిచేసిన ఘనత మన ముఖ్యమంత్రిది జనవరి నుండి చెప్పినట్లుగా ఫంక్షన్లో 3000 రూపాయలు చేస్తున్నారని అటువంటి ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు చల్లగా ఉండీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాలపాడు సచివాలయ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ రామకోటేశ్వరరావు, జంగాసైదులు, మాజీ ఎంపీపీ భూషణం చెన్నయ్య, ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గద్దల వేదమని, వార్డు మెంబర్లు శంకర్ శెట్టి సుబ్బారావు మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ మస్తాన్, లంకె మల్ల రాయుడు, పెరుమాళ్ళ రామారావు శంకర్ శెట్టి చిన్ని, మంచి గురువారావు, సంక్రాంతి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు





